PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 21-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 140 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

### కటుఉంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్



ములుగు,జనవరి19(ఆర్ఎన్ఎ): మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

### స్వయంగా స్వాగతం పలికిన మోదీ



- ఘన స్వాగతం: యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఢిల్లీ పర్యటనకు రాగా, ప్రధాని మోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.
- స్వల్పకాలిక పర్యటన: విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం, అల్ నహ్యాన్ ఢిల్లీలో కేవలం రెండు గంటలు మాత్రమే గడపనున్నారు.
- చర్చాంశాలు: ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ మరియు ఇంధన రంగాల్లో పరస్పర సహకారంపై నేతలు చర్చలు జరపనున్నారు.
- వ్యూహాత్మక ప్రాధాన్యత: పశ్చిమ ఆసియాలో (ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, యెమెన్ అంశం) అస్థిర పరిస్థితులు నెలకొన్న వేళ ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఢిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే ఢిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

"సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పేజి 2లో

## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ




సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, పేజి 2లో ▶

## జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం




2లో

## ఏడాదిన్నరలో రూ.23.5లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి: లోకేశ్



జ్యూరిక్: తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. "సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు" అని లోకేశ్ అన్నారు.

## భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

### ఇన్వెస్టర్లకు డబుల్ బొనాంజా




- బంపర్ లిస్టింగ్: ఐపీఓ (ఇష్యూ) ఇష్యూ ధర రూ. 23 కాగా, స్టాక్ మార్కెట్‌లో దాదాపు 96.5% ప్రీమియంతో (సుమారు రూ. 45 వద్ద) లిస్ట్ అయ్యింది.
- రెట్టింపు లాభం: షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లకు మొదటి రోజే దాదాపు రెట్టింపు లాభం లభించింది.

ఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్‌లోకి బంపర్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.23 కాగా.. 96.5 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. బీఎస్ఈలో 96.56 శాతం ప్రీమియంతో రూ.45.21 వద్ద లిస్ట్ కాగా.. ఎన్ఎస్ఈలో 95.65 శాతం ప్రీమియంతో రూ.45 వద్ద లిస్టింగ్‌కు వచ్చింది. అంటే ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు దాదాపు రెట్టింపు ప్రతిఫలం పొందారన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.19,456.965 కోట్లుగా తేలింది.

భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ రూ.1,071 కోట్ల ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.21–23గా కంపెనీ నిర్ణయించింది. 2026లో మెయిన్‌బోర్డు కేటగిరీలో ఐపీఓకు వచ్చిన తొలి కంపెనీ కాగా.. ఆరంభమైన కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. చివరిరోజు నాటికి రూ.1.17 లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 146.81 రెట్ల స్పందన అందుకుంది. పేజి 2లో

## డ్రైవర్‌కు ఫిట్స్.. ఆర్టీసీ బస్సు బోల్తా



గరివిడి: విజయనగరం జిల్లా గరివిడి మండలం అప్పన్నవలస వద్ద సోమవారం ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. రాజాం నుంచి పల్లెవెలుగు బస్సు విజయనగరం వస్తోంది. ఈ క్రమంలో డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులకు తీవ్రగాయాలు, మరికొందరికి స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవరు కండక్టర్‌తో కలిపి 87 మంది ఉన్నారు. డ్రైవర్ అప్పల గురువులు ఇప్పటికీ అపస్మారక స్థితిలో ఉన్నారు. ప్రమాద స్థలాన్ని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావులు పరిశీలించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రియుడితో కలిసి భర్త హత్య.. భార్య సహా ముగ్గురు నిందితులు అరెస్టు



2లో

## ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి




2లో

# సంపాదకీయం

## జాషువా అడుగుజాడల్లో మధురకవి మల్లవరపు

కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని పాఠకవిధేయంగా కవిత్వంలో ప్రబోధించాలి. వేమన నుండి గద్దర్ వరకూ అనేకమంది మహాకవులు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించి సాహిత్యానికి సమున్నత విలువనూ విస్తృతినీ సమకూర్చారు. ఇదే ఎరుకతో జాషువా లాంటి కవులు పద్యకవిత్వాన్ని మరోమలుపు తిప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో జాషువా మార్గంలో మడమ తిప్పకుండా పయనించిన సాహితీమూర్తుల్లో విశిష్టకవి మల్లవరపు జాన్.

జాన్ పేరు ఈ తరం వచన కవులకు పరిచయం లేకపోవచ్చు. దివాకర్ల వెంకటావధాని, విశ్వనాథ సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కరుణశ్రీ, సినారె, బోయి భీమన్న, కొలకలూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, బేతవోలు రామబ్రహ్మం వంటి సుప్రసిద్ధ కవి పండితులకు మాత్రం నులివెచ్చని రాగిముద్ద లాంటి ఆయన పద్యకవిత్వం పరమ ఇష్టం. "తేనెలూరు తెల్గు తీరు గనుంగొన కోర్కె వొడమువారు" మల్లవరపు జాన్ కావ్యాలను పరిశీలించమని తుమ్మల సీతారామమూర్తి రసహృదయులకు పిలుపునిచ్చాడు. "జాన్ పద్యం మాధుర్యగుణ భూయిష్ఠమైన"దని 'అతుకుల బ్రతుకులు' కావ్య పీఠికలో దాశరథి కితాబిచ్చాడు.

'మధురకవి'గా ప్రఖ్యాతిగాంచిన మల్లవరపు జాన్ 1927 జనవరి 22న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఒంగోలు తాలూకా చీమకుర్తిలో దావీదు, రత్నమ్మ దంపతులకు జన్మించాడు. "చెప్పులు కుట్టి జీవనము సేయు కుటుంబము నందు బుట్టి, చిన్నప్పటి నుండి శారద పదార్చన జేసితి" అని ఈ కవి చెప్పుకున్నట్లుగానే-- అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, కఠోర కృషితో జ్ఞానార్జన చేసి, ఉద్దండ పండితులను ఢీకొని, ప్రభావశీలమైన పద్యకవిగా జాన్ రాణించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన జాన్ తర్వాత ప్రథమశ్రేణి తెలుగు పండితుడై వందలాదిమంది శిష్యులకు భాషా సాహిత్యాను బోధించి, ఉత్తమ గురువుగా ప్రకాశంజిల్లాలో పేరు గాంచాడు.

ప్రారంభ దశలో ముత్యాల సరాల శైలిలో గేయ కవిత్వం రాశాడు. ఒంగోలులోని శఠగోపనాచార్యుని సహకారంతో సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలను, పంచకావ్యాలను అధ్యయనం చేసి, పద్యకవిత్వం వైపు కలం సారించాడు. పౌరాణిక పద్య నాటకాల ప్రభావంతో క్రైస్తవ ఇతివృత్తం నేపథ్యంలో జాన్ రాసిన 'సాంసన్ డెలీల' (1967) పద్యనాటకం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చింది. 'విశ్వప్రకాశం' (1973), 'అతుకుల బ్రతుకులు' (1981), 'కాంతిరేఖలు' (1987), 'సూక్తిశతకం', 'సరసవినోదిని' (1991), 'చిరస్మరణీయులు' (1993), 'భావ విపంచి' (1996), 'పుణ్య పురుషుడు' (2005) వంటి ఖండకావ్యాలతో, కృతులతో మల్లవరపు జాన్ ఆధునిక పద్య కవిత్వంలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నాడు. మైసూరు తదితర విశ్వవిద్యాలయాల్లో జాన్ రచనలు పాఠ్య గ్రంథలుగా ఉండటం అరుదైన విషయం. అవిద్య, పేదరికం, మద్యపానం, అధిక జనాభా, కుటుంబ నియంత్రణ, అవినీతి, లంచగొండితనం, వరకట్నం, మహిళాభ్యుదయం, దళితుల సంక్షమం, కులనిర్మూలన, దేశభక్తి లాంటి అంశాలపట్ల ప్రజల్లో సదావగాహన కల్పించడానికి కవిత్వం ద్వారా జాన్ కృషి చేశాడు. అభ్యుదయ కవితా ప్రభంజనం తీరం దాటుతున్న సాహిత్య సందర్భంలో కవిగా రంగప్రవేశం చేసిన మల్లవరపు జాన్, అస్తిత్వ ఉద్యమాలు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న సందర్భంలో కన్ను మూశాడు (2006 ఆగస్ట్ 12).

ఈ నాలుగు దశాబ్దాల్లో సాగిన సామాజిక ఉద్యమాల మౌలిక ఆశయాలను ప్రతిభావంతంగా జాన్ అక్షరబద్ధం చేశాడు. "పనులు జేయకుండ పంచభక్ష్యములను/ తేరగా భుజించి తిరుగువారు/ కష్టజీవి సొమ్ము కాజేయు గజదొంగల"ని అభ్యుదయ కవిలా గర్జించాడు. "సామ్రాజ్యవాదుల సాహచర్యంబున, స్వార్థ జీవనుల హస్తములజిక్కి" మాతృదేశం విలవిలలాడుతుందని జాతీయోద్యమ కవిలా ఆవేదన చెందాడు. సంప్రదాయ ఛందోబంధోబస్తుల రహదారుల్లో ప్రయాణం చేస్తూనే, ఆధునిక దృష్టితో నిరాడంబరమైన శిల్పచాతుర్యంతో ప్రజాకవిత్వాన్ని సృజించి, జాన్ సమకాలీన పద్యకవులకు ఆదర్శంగా నిలిచాడు

అస్తిత్వ ఉద్యమాల నేపథ్యంతో వెలువడే వర్తమాన సాహిత్యానికి జాన్ కవిత్వం సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తుంది. అసమ సమాజ దుర్నీతిని, మతరాజకీయాల పెనుప్రమాదాలను మల్లవరపు జాన్ తీవ్రంగా వ్యతిరేకించాడు. రామ జన్మభూమి, బాబ్రీ మసీదు గొడవల నెత్తురు మడుగుల్లో బ్రతుకు దుంపతెగుతుందని" బాధపడుతూనే "ఓమన్న, ఆమెన్ నన్న, రహీమన్న పదాలు సన్నిహిత తుల్యార్థ/ స్తోమము" లని ('భావ విపంచి') మతసామరస్యాన్ని ప్రబోధించాడు. "హరిపదాల బుట్టి అరుగుదెంచిన గంగ/ పాప జనుల శుద్ధి పరచుచుండ/ అజుని పాదజనితు లస్పృశ్యులెట్లైరి?" అని పౌరాణిక దృష్టితోనే కులవ్యవస్థ కుటిలత్వాన్ని ప్రశ్నించాడు. విష్ణుపాదాల నుండి పుట్టిన గంగ పవిత్రమైనదైతే, బ్రహ్మ పాదాల నుండి జనించినట్లు చెప్పబడుతున్న అతిశూద్రులైన దళితులు అంటరానివారు ఎందుకయ్యారని తర్కబద్ధంగా జాన్ వాదించాడు. "పురుషులతో సమానంగా సర్వకార్యములు నెరపిడి శక్తియుక్తులు నేర్చిన" ఆధునిక స్త్రీలను అణచివేయడం సభ్యసమాజానికి సిగ్గుచేటు అన్నాడు.

పద్యకవుల్లో మృగ్యమైన అంతర్జాతీయ రాజకీయస్పృహ జాన్ కవిత్వంలో దర్శనమిస్తుంది. కువైట్‌ను కబళించిన అమెరికా ఆధిపత్యం, గల్ఫ్ యుద్ధాల దుష్ప్రభావం లాంటి అంశాలను తన పద్యాల్లో అక్షరబద్ధం చేశాడు. అమెరికా యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ "ఒక సద్దాము పట్టగా సకలోర్వీ నాశనముసల్పుట తగునా? ఐక్య రాజ్యపున్ సమితి ప్రపంచ శాంతికై సత్వరయత్నము చేయదేలకో?" అని ఆక్షేపించాడు. "సాకు మోపి గర్వమున 'నిరాకు' ప్రజల/ అసువులను దీయు నమెరికానడ్డగించు/ పరమ ధీరులు లేరా ప్రపంచమందు?" ('పైశాచిక ప్రవృత్తి') అంటూ జాన్ కవి వేసిన సూటి ప్రశ్నలకు నేటికీ ప్రాసంగికత ఉంది. విశ్వమానవాళికి సమతా సందేశాన్నందించిన గౌతమ బుద్ధుని "లోకపరివర్తన దృక్పథమున్న గొప్ప సన్యాసి" అని, "మానవాభ్యుదయద్రష్ట" అని ప్రస్తు తించాడు. అంబేద్కర్ స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని 'భారత రత్న' పద్య ఖండికలో చిత్రించాడు. "జాతి భవిష్యదభీప్సుతుండు" అని రాజ్యాంగ నిర్మాతకు జేజేలు పలికాడు."లలితకళా విలాస విపులార్థ పరిస్ఫుట భక్తిభావనోజ్వలతర కౌముది విభవ సారము"లాంటి సంస్కృత సమాసభూయిష్ఠ రచనాసంవిధానంతో పద్యాలు రాసినప్పటికీ,

# అరుణాచల గిరిపై ముస్తాబాద్ స్వాముల అడుగుజాడలు: శివనామ స్మరణతో పులకించిన క్షేత్రం!



- అరుణాచల క్షేత్రంలో ముస్తాబాద్ అయ్యప్ప స్వాముల భక్తి పారవశ్యం: ఒక ఆధ్యాత్మిక యాత్ర కథనం

మేకార్తి దినపత్రిక జనవరి ప్రతినిధి

వేదిక: అరుణాచలం (తిరువణ్ణామలై), తమిళనాడు విశేషం: మాఘ అమావాస్య పర్వదినం పీఠిక: స్మరణ మాత్రం చేతనే ముక్తినిచ్చే క్షేత్రం "కాశ్యాం తు మరణాన్ముక్తి: స్మరణాదరుణాచలే" అని పురాణాలు ఘోషిస్తున్నాయి. కాశీలో మరణిస్తే ముక్తి లభిస్తుందని, కానీ అరుణాచలంలో కేవలం ఆ స్వామిని స్మరించుకుంటేనే మోక్షం లభిస్తుందని దీని అర్థం. అటువంటి పరమ పవిత్రమైన క్షేత్రంలో, మాఘ మాసపు అమావాస్య వేళ ముస్తాబాద్?కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం అడుగుపెట్టింది. నిత్యం అయ్యప్ప నామ స్మరణతో పునీతమయ్యే ఈ స్వాములు, శివ స్వరూపమైన అరుణగిరి చెంతకు చేరుకోవడం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగమంగా మారింది. మాఘ అమావాస్య: మౌన వ్రతం - మోక్ష ద్వారం ఈ ఏడాది జనవరి 18, 19 తేదీల్లో వచ్చిన మాఘ అమావాస్య (మౌని అమావాస్య) అత్యంత విశిష్టమైనది. మాఘ మాసంలో నదీ స్నానానికి, దాన ధర్మాలకు ఎంతటి ప్రాధాన్యత ఉందో, అరుణాచల గిరి ప్రదక్షిణకు అంతటి ఫలం ఉంటుందని భక్తుల నమ్మకం. ముస్తాబాద్ స్వాములు ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని, తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి, గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. 14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ: అడుగు అడుగునా ఒక అద్భుతం అరుణాచలంలోని గిరి ప్రదక్షిణ కేవలం ఒక నడక కాదు, అది ఒక తపస్సు. 14 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ఎనిమిది దిక్కులలో ఉన్న ఎనిమిది లింగాలు (అష్ట లింగాలు) భక్తులను ఆశీర్వదిస్తాయి:

- ఇంద్ర లింగం: ఐశ్వర్యం, కీర్తిని ప్రసాదిస్తుంది.
- అగ్ని లింగం: అనారోగ్యాలను తొలగించి శక్తినిస్తుంది.
- యమ లింగం: మృత్యు భయాన్ని పారద్రోలుతుంది.
- నైరుతి లింగం: శత్రు బాధల నుండి విముక్తి కలిగిస్తుంది.
- వరుణ లింగం: వ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది.
- వాయు లింగం: శ్వాసకోశ మరియు మానసిక ప్రశాంతతనిస్తుంది.
- కుబేర లింగం: ఆర్థిక స్థిరత్వాన్ని చేకూరుస్తుంది.
- ఈశాన్య లింగం: సంపూర్ణ జ్ఞానాన్ని మరియు మోక్షాన్ని ప్రసాదిస్తుంది.

ముస్తాబాద్ స్వాములు ఈ అష్ట లింగాలను దర్శించుకుంటూ, మండుతున్న ఎండను లెక్కచేయక, శివ నామ స్మరణతో 14 కిలోమీటర్ల దూరాన్ని సునాయసంగా పూర్తి చేశారు. "ఆ కొండ వైపు ఒక అడుగు వేస్తే యజ్ఞం చేసిన ఫలితం దక్కుతుందని శాస్త్రాలు చెబుతుంటే, మేము వేసిన ప్రతి అడుగు మా జన్మను ధన్యం చేసింది" అని స్వాములు తమ అనుభూతిని పంచుకున్నారు.బంగారు ఆలయంలో పరమేశ్వరుని దర్శనం గిరి ప్రదక్షిణ అనంతరం, భక్తులు ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారు. అరుణాచలేశ్వరుడు ఇక్కడ 'తేజోలింగం' (అగ్ని లింగం) రూపంలో కొలువై ఉన్నాడు. ఆలయ శోభ, ఆ గోపురాల వైభవం భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఉన్నామలై అమ్మవారి దర్శనంతో స్వాములు తమ యాత్రలోని ప్రధాన ఘట్టాన్ని పూర్తి చేశారు. ఆలయ లోపల ఉండే ఆ ఆధ్యాత్మిక తరంగాలు తమలోని ఒత్తిడిని, అలసటను పటాపంచలు చేశాయని వారు ఆనందం వ్యక్తం చేశారు.ముస్తాబాద్ భక్తుల సందేశం యాత్ర ముగించుకుని తిరుపతికి బయలుదేరుతున్న సందర్భంగా స్వాములు మాట్లాడుతూ: "మా ముస్తాబాద్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ అరుణాచలేశ్వరుడిని వేడుకున్నాము. ఇక్కడి గిరి ప్రదక్షిణ మాలో ఒక కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ ఆధ్యాత్మిక యాత్ర మా జీవితంలో మరువలేని గుర్తు.

ముగింపు: తదుపరి లక్ష్యం తిరుమల అరుణాచల శివ జాతరను కనులారా వీక్షించి, తరించిన స్వాముల బృందం ఇప్పుడు తిరుమల వేంకటేశ్వరుని దర్శనార్థం ప్రయాణమయ్యారు. హరిహర పుత్రుని దీక్షలో ఉండి, హరుడిని దర్శించుకుని, ఇప్పుడు హరి చెంతకు చేరుతున్న ఈ స్వాముల యాత్ర సంపూర్ణ ఆధ్యాత్మికతకు అద్దం పడుతోంది.

మేకార్తి దినపత్రిక, ప్రత్యేక ఆధ్యాత్మిక విభాగం.



## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

మొదటి పేజీ తరువాయి

గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా,, ÷ళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

## ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విజయవాడ, విశాఖ వైపు బస్సులు లేవంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈటీవీలో వచ్చిన స్క్రోలింగ్‌పై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించారు. డీపీటీఓతో ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ, విశాఖకు అదనపు బస్సులు ఏర్పాటు చేశామని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా నిన్న రాత్రి హైదరాబాద్‌కు వెళ్లిన బస్సులు తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇవాళ సాయంత్రం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల డిపోల నుంచి బస్సులు తరలించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ, హైదరాబాద్ వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

మొదటి పేజీ తరువాయి

దీంతో బంపర్ లిస్టింగ్‌ను ముందే ఊహించారు. అందుకు తగ్గట్టే లిస్టింగ్‌లో అదరగొట్టింది. రికార్డు పరుగులు.. రూ.3 లక్షలు దాటిన కిలో వెండి



1972లో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటైంది. జారియా (ఝూర?ండ్), రాణిగంజ్ (పశ్చిమ బెంగాల్)లోని కోల్ మైన్స్ నుంచి కోకింగ్ కోల్‌ను సరఫరా చేస్తోంది. కోల్ ఇండియా వాల్యూ అన్‌లాక్‌లో భాగంగా అనుబంధ సంస్థలో వాటాలను ప్రభుత్వం విక్రయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (రాఖీూ) ద్వారా కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించింది. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టంతో 83,039.21 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 165 పాయింట్ల నష్టంతో 25,529.25 వద్ద కొనసాగుతోంది.

# ఆర్మూర్ డిపో వద్ద ఎగిసిన నిరసన జ్వాల

– ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల గర్జన!"

మేకార్తి దినపత్రిక
ఆర్మూర్, నిజామాబాదు జిల్లా:తమను ప్రభుత్వంలో సంపూర్ణంగా విలీనం చేయాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్?లో ఉన్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిజామాబాదు జిల్లా ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ కార్మికులు గళమెత్తారు. మంగళవారం ఆర్మూర్ ఆర్టీసీ డిపో గేట్ వద్ద కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన



చేపట్టారు.తమ సమస్యల పట్ల ప్రభుత్వం మరియు యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం డిపో గేట్ ముందు శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ప్రభుత్వంలో విలీనం ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు తక్షణమే పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.–ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు ఖ. రవీందర్, ఎ. రమణయ్య, గోవర్ధన్, మరియు +. మహేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నా, వారి హక్కుల సాధనలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్**

–ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగించాలి.

–కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

–పని ఒత్తిడి తగ్గించి, సౌకర్యాలు కల్పించాలి.

ఈ నిరసన కార్యక్రమంలో డిపోకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ విభాగం కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచ్

– సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 20 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ చీకుటి మహేష్ యాదవ్ ఉప సర్పంచ్ మెతుకు బాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని విశ్వసించి ముఖ్యంగా నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్థానికులు కావడం స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండటం వలన వారి ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రానున్న రోజులలో గ్రామాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు గ్రామంలోని చారిత్రాత్మక శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తాను పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటాం అని అన్నారు ఈ కార్యక్రమంలో పర్శ హన్మాండ్లు కొమిరిశెట్టి తిరుపతి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన బిఆరఎస్ పార్టీ నాయకులు మున్నూరుకపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు రామ కుమారుడు విద్యార్థి బుర్ర బాలు.
మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ తన పుట్టినరోజు పురస్కరించుకొని మున్నూరుకపు సంఘం ఆవరణలో కుటుంబ సభ్యుల మరియు తన సహచర విద్యార్థులతో మరియు బిఆరఎస్ పార్టీ నాయకులతో కలిసి మొక్క నాటిన విద్యార్థి బుర్ర బాలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పరితపిస్తున్న జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్ల మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలుస్తున్నారు. అందులో భాగంగా మా కుమారుని జన్మదినం సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం ఐలాపురం వెంకటరమణ,పొన్నం తిరుపతి, చేపూరి మహిపాల్, వంచ వీరారెడ్డి, చేపూరి దేవేందర్, బొడ్డు రమేష్, చేపూరి గణేష్, బుర్ర కనకయ్య,ఆముదాల లచ్చిరెడ్డి, ముదం కమలాకర్, దయ్యాల రాయమల్లు, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమల్ గౌడ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు.

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్.
– సీపీఐ సీనియర్ నేత శంకరయ్యకు కన్నీటి నివాళులు.

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చేర్యాల పట్టణ సీనియర్ నాయకుడు ముస్త్యాల శంకరయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా ఉంటూ ఏఐటీయూసీ, బీకేఎంయూ సంఘాలలో పదవుల్లో పనిచేస్తూ చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ఉద్యమాలతో కీలక పాత్ర పోషించి సీపీఐ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. శంకరయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, గోమారపు నర్సయ్య, మాజీ మావోయిస్టు పార్టీ నాయకుడు ఆరే సాయన్న తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 05 మందికి 50,500/- రూపాయల జరిమానా

– డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 02 ఇద్దరికీ ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 10,000 రూపాయల జరిమానా
– మొత్తం జరిమానా డబ్బులు 60,500/-

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 50,500/- రూపాయల జరిమాన విధించారు.
డ్రైవింగ్ లైసెన్లేని 02 గురికి 10 వేల జరిమానా విధించారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వారికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కాటన్ సంజీవులు మరియు ముస్తాల తేజ.

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కాటం సంజీవ్ మరియు ముస్త్యల తేజ . తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గంలో జనగామ మరియు చేర్యాల మున్సిపాలిటీ మరియు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ పనులు, మౌలిక వసతుల కల్పనతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల వ్యూహాలు, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తీసుకోవాల్సిన కార్యాచరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ,“జనగామ మున్సిపాలిటీ మరియు చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. గ్రామీణ ప్రాంతాలే కాదు, మున్సిపల్ పరిధిలోని సమస్యలను కూడా సమగ్రంగా పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే విధంగా పార్టీ వ్యూహాలు ఉండాలి” అని సూచించారు. స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# ప్రజలారా! వికలాంగులకు రాజకీయ అవకాశం కల్పించండి.

– అంగవైకల్యం శారీరకానికే కానీ మనసుకు కాదు.
– టీవీవి సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ విజ్ఞప్తి.

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ వికలాంగుల వేదిక సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వికలాంగులకు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని,మున్సిపల్ ఎన్నికలు మన సమాజ భవిష్యత్తును నిర్ణయించే ముఖ్యమైన ఘట్టాలనీ,ఈ ఎన్నికలలో,శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్న వికలాంగులకు తగిన ప్రాధాన్యత కల్పించడం మనందరి బాధ్యత అనీ,అంగవైకల్యం శారీరకానికే కానీ మనసుకు కాదని,మున్సిపల్ ఎన్నికలలో వికలాంగులకు సానుభూతితో కాకుండా నమ్మకముతో ఒక అవకాశాన్ని కల్పించాలని ప్రజలను కోరారు.వికలాంగులకు సరైన అవకాశం కల్పిస్తే,వారు సమాజానికి ఎంతో సేవ చేయగలరనీ,వారి సేవలను ప్రజలంతా గుర్తించి రాజకీయాల్లోకి ప్రోత్సహించాలన్నారు.చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో,వికలాంగుల పక్షాన నిలబడి,సమానత్వం అలాగే భాగస్వామ్యం కలిగిన సమాజాన్ని నిర్మించడానికి ప్రజలంతా కృషిచేసి వికలాంగుల హక్కులను కాపాడాలని విన్నపించాడు.అలాగే వికలాంగులు తమ అపారమైన సామర్థ్యాన్ని అలాగే నాయకత్వ లక్షణాలను నిరూపించుకోవడానికి రాజకీయ రంగాల్లోకి ఒక వేదికగా ఉపయోగించుకోవాలనీ వికలాంగులకు తెలిపాడు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

– గేయాన్ని రచించి రిలీజ్ చేసిన పిన్నింటి రత్నం.

మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ మరియు సమాచార శాఖ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం రోడ్డు భద్రత నియమాలపై పాటలు రాసి ప్రజలను చైతన్య పరుస్తున్నాడు, ఈ సందర్భంగా పిన్నింటి రత్నం మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాలు సందర్భంగా రోడ్డు భద్రత మనిషి బాధ్యత అని మత్తును సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష జరిమానా వేస్తారని అతివేగమే నిన్ను ఆగము చేస్తది తప్పకుండా అందరూ విధిగా హెల్మెట్ వాడాలని ఈ గేయాన్ని రచించాడు పల్లవి వేగము వద్దురా రన్నో నీ ప్రాణమే ముద్దుర అన్న / బండి మీద భద్రంగా వెళ్ళు తలకు హెల్మెట్ మర్చిపోవద్దు / అటు ఇటు చూసుక ఆగమాగంగాకు/ ఆలస్యమైతదని అన్ని కట్టులు కొడితే /విలువైన ప్రాణాలు గాల్లోన కలుసురా (వేగము వద్దు )చరణం 1) రోడ్డు భద్రత మనిషి బాధ్యతని తెలుసుకొని నువ్వు డ్రైవింగ్ చెయ్యి /2 మత్తును సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష వేసి జరిమానా వేస్తారు/2 అతివేగమే నిన్ను ఆగము చేస్తది 2 మతిమరుపు లేకుండా మంచిగా నడపరా (వేగము వద్దు ) చరణం 2) లైసెన్స్ లేకుండా వాహనం నడపొద్దు రహదారి రక్తపు ఏరులై పారొద్దు /2 మూలమలుపుల వద్ద స్పీడు బ్రేకర్ ఉంటే అది చూసి గమనించి మెల్లగా వెళ్లాలి /2 రోడ్డు ప్రమాదాలు నీవల్ల జరగదు 2 ట్రాఫిక్ రూల్స్ అన్ని పాటించి తీరాలి (వేగమువద్దు )చరణం:3) ఒక్క చెయ్యితో బండి నడపొద్దు నీవన్న బొక్కలిరిగి ఇంట్లో నడి మంచంలో పంటవు /2 చెవులల్లో సెల్ ఫోను హెర్ఫోన్ తగిలించి మతిమరుపు ఉన్నట్టు డ్రైవింగ్ చేస్తావు /2 పోజులు కొట్టక పోరమెల్లగా తమ్మి 2 నిండైనా జీవితం పండోలే రాలొద్దు (వేగము వద్దు ) చరణం 4) మైనరు పిల్లలకు వాహన మిచ్చితే కఠిన చర్యలందు కాసుకోరా తమ్మి/2 చలాన్లు పైనులు అధికంగా కట్టకు రోడ్డు భద్రత నియమాలు పాటించు/2 నీకు రక్షణ ఉండే మన పోలీస్ శాఖన్న 2 మంచి ప్రయాణమే మన బతుకు నిలిచురా అని ప్రజలకు తన కలము ద్వారా గలము ద్వారా చైతన్య పరుస్తున్నాడు,

# మాదిగ ఆత్మీయ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక జనవరి 20 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ రోజు మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి స్థానిక సంస్థ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గా గెలిచిన 33 మందిని ఘనంగా సన్మానించారు సభ అధ్యక్షులు మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ గ్యార దేవరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కటకం మృత్యుంజయం కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే గంభీరావుపేట సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సగౌడ్ , ఉప సర్పంచ్ లక్కీరెడ్డి కమలాకర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అంబెద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు ఇర్గిభాను , ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, ఐక్యవేదిక మండల కో కన్వీనర్ మిద్దె సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇర్గ సందీప్, బండమిది దేవయ్య, జోగు జగన్, గుండెల్లి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ తో బిబిస్మాట్ క్యాలెండర్ ఆవిష్కరణ

మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చేత బిబి స్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని, తెలంగాణ ఉద్యమంలో ప్రైవేట్ పాఠశాల పాత్ర మరువలేనిది అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వద్ద మీ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిబిస్మాట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి రాష్ట్ర కోశాధికారి జీ.శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణరక్ష – 'అరైవ్ అలైవ్'లో మడికొండ పోలీసుల అవగాహన కార్యక్రమం

మేకార్తి దినపత్రిక

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'అరైవ్ అలైవ్ ' కార్యక్రమం, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మడికొండ సెంటర్‌లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మడికొండ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలుగా మడికొండ సెంటర్, ఓఆర్ ఎలకుర్తి క్రాస్?రోడ్, ఓఆరర్ ధర్మసాగర్ అప్రోచ్ రోడ్లు, బట్టుపల్లి చింతలు తదితర ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను



సమావేశానికి ఆహ్వానించి, వారి మనోవేదనను ప్రజల ముందుంచడం కార్యక్రమానికి హృదయస్పర్శి వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, "ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే అతడు మన మధ్యనుండి వెళ్లిపోవడమే కాదూ ఒక కుటుంబం రోడ్డున పడినట్టే" అని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రిని కోల్పోయిన చిన్నారులు, కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తను కోల్పోయిన భార్యలు ఇలా ఒక్కో కుటుంబం ఎదుర్కొంటున్న బాధను చూపిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. మృతుల సగటు వయస్సు 20-40 ఏళ్ల మధ్యనే ఉండడం ఆందోళన కలిగించే అంశమన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా హెల్మెట్ ధరించకపోవడం, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ఉన్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులు కొన్నిసార్లు పోలీసులను దూషించినా, అది శిక్ష కోసం కాదు వారు సురక్షితంగా గమ్యం చేరాలనే హెచ్చరిక కోసమేనని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం పోలీసుల ఉద్దేశ్యం కాదన్నారు. కార్యక్రమం చివర్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని కోరుతూ, హాజరైన ప్రజలతో ప్రమాణం చేయించారు. రోడ్డు భద్రతపై నిరంతర అవగాహనతోనే ప్రాణనష్టం తగ్గుతుందన్న సందేశాన్ని పోలీసులు మరోసారి బలంగా వినిపించారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో జట్టు కెప్టెన్‌గా ఎడ్ల ఉదయశ్రీ

మేకార్తి దినపత్రిక



నారాయణపేట జిల్లాలో జరుగుతున్న 35వ తెలంగాణ అంతర్‌జిల్లాల రాష్ట్ర స్థాయి ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో జట్టుకు నర్సంపేట జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థిని ఎడ్ల ఉదయశ్రీ కెప్టెన్?గా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఉదయశ్రీ జిల్లా స్థాయిలో ప్రదర్శించిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నారు. ఆమెకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు ఈ నెల 19 నుంచి 21 వరకు నారాయణపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోట రాంబాబు వెల్లడించారు. ఉదయశ్రీ నాయకత్వంలో జట్టు మెరుగైన ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.

# 45వ జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ - రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్).



మేకార్తి దినపత్రిక జనవరి 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాయ్‌పూర్‌లో నిర్వహించిన 45వ జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్?షిప్ లో తెలంగాణ జూనియర్ బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి కాంస్య పతకం సాధించిన సిద్దిపేట జిల్లా హోంగార్డు అధ్యక్షుడు నరేందర్ రెడ్డి కుమార్తె చిరుకోటి రష్మిత రెడ్డి 309o312=621 స్కోర్ తో రాణించింది. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్ అభినందించారు. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చిన క్రీడాకారిణి ని మరియు వారి కోచ్? డాక్టర్ రవిశంకర్ ను అభినందనలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా గీసుకొండలో సీఐటీయూ జీప్ జాత

**- రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని డిమాండ్**

మేకార్తి దినపత్రిక

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా గీసుకొండ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జీప్ ప్రచార జాత నిర్వహించారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 11 సంవత్సరాలుగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ జీప్ జాతను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు, విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు, అలాగే పార్లమెంట్?లో తీసుకొచ్చిన ప్రైవేటీకరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ.16



లక్షల కోట్ల మేర రాయితీలు ఇచ్చిందని, మరోవైపు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులను ఆదుకోవడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మతకలహాలను రెచ్చగొట్టి దేశ ప్రజలను విభజించే రాజకీయాలు బీజేపీ చేస్తోందని, ఈ ప్రజావ్యతిరేక చట్టాలు రద్దు అయ్యే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గీసుకొండ మండల కన్వీనర్ తోగిటి బ్రహ్మాచారి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వీరగోని శంకరయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బద్రి కోట సంతోష్, కార్తీక్, ఎల్లమ్మ, కోట రజిత తదితరులు ఈ జీప్ జాతలో పాల్గొన్నారు.

# ఐటీడీపీ ఆధ్వర్యంలో వీరులపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

మేకార్తి దినపత్రిక



ఐటీడీపీ ఆధ్వర్యంలో వీరులపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఐటిడిపి నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్మూరి శేషు
జనవరి 15వ తేదీన ప్రజాశక్తి వీరులపాడు మండలం అనే వాట్సాప్ గ్రూపులో బి. హరిసింగ్ అనే వ్యక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించిన ముఖ్యమంత్రి ఒక సినిమా పాటకు డాన్స్ చేస్తున్నట్లుగా సృష్టించిన మార్ఫింగ్ వీడియోను పోస్ట్ చేశారు అంతేకాకుండా ఇప్పటికే ప్రభుత్వం పరిష్కరించిన పీఆర్సీ డీఏ సరెండర్ లీవులు వంటి అంశాలపై ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి ముఖ్యమంత్రి వ్యక్తిత్వానికి మరియు ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన సదరు వ్యక్తిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీపి నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్మూరి శేషు కోరారు

# భారతదేశం ఆర్థిక రాజధాని ముంబై పైన బీజేపీ జెండా

**- దామెర బిజెపి మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్**

మేకార్తి దినపత్రిక



ముగిసిన థాక్రేల శకం: భారత దేశ ఆర్థిక రాజధాని ముంబై మేయర్ పీఠం బీజేపీ కైవసం. మూడు దశాబ్దాల థాక్రేల ఆధిపత్యానికి తెరపడింది.క్లీన్ స్వీప్: 29 మున్సిపాలిటీలలో 25 చోట్ల బీజేపీ కూటమి జయకేతనం.60 శాతం పైగా వార్డులను గెలుచుకున్న బిజెపి విపక్షాల వైఫల్యం: 2869 వార్డులలో అనేక మున్సిపాలిటీలలో ఖాతా తెరవని కాంగ్రెస్ 324 వార్డులకు పరిమితమైంది.. 24 చోట్ల అడ్రస్ లేని పార్టీ168 వార్డులను గెలిచిన థాక్రే సోదరులు. 119 వార్డులను గెలిచిన ఎంఐఎం, 36 వార్డులతో సరిపెట్టుకున్న శరద్ పవార్ నిసీపీ పార్టీ.వారసత్వ రాజకీయాల కంటే అభివృద్ధి మరియు ప్రధాని మోడీ అభివృద్ధి మంత్రానికే ప్రజలు పట్టం కట్టారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.
కొత్త చరిత్ర వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికి, భారత దేశ నూతన రాజకీయాలకు మరాఠా గడ్డ దిక్సూచిగా నిలిచింది.తెలంగాణలో రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లలో పరకాల గడ్డమీద బిజెపి జెండా ఎగరవేస్తాం.

# 26.వ జాతీయ యువ పార్లమెంటరీ పోటీలలో విజయం సాధించిన నక్షత్ర.



మేకార్తి దినపత్రిక జనవరి 20 అక్బర్ పెట్.భూంపల్లి మండలం రిపోర్టర్ బాస బాలకిషన్.

దేశ రాజధాని ఢిల్లీలో 2024 ఆర్ 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 26వ జాతీయ యువ పార్లమెంటరీ పోటీలలో విజయం సాధించి. పాలరమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రిచే అవార్డు అందుకున్న అక్బర్పేట్ బొంపల్లి మండలంలోని రుద్రారం గ్రామ పద్మశాలి కుటుంబానికి చెందిన తుమ్మ సప్న మురళి కూతురు నక్షత్రం బొంపల్లి పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాళరాజు ఉపాధ్య క్షులు వంగరి వెంకటేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల నవీను కార్యదర్శి ఆకుపత్తి రాము కోశాధికారి తాళ్ల కరుణాకర్

# భారతీయ యువసేవ సంఘ్ ఆధ్వర్యంలో భూమిపుత్ర కిసాన్ వాహిని రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం

మేకార్తి దినపత్రిక

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ విజయవాడ లో జరిగింది**



భారతీయ యువసేన ఆధ్వర్యంలో భూమిపుత్ర కిసాన్ వాహిని అధ్యక్షతన విజయవాడ మహానగరంలో రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి న్యూఢిల్లీ నుంచి విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ దక్షిణ భారత ఇన్చార్జి భారతీయ యువసేవ సంఘం జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చౌరవిదాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు. భూమిపుత్ర కిసాన్ వాహిని సంస్థ లక్ష్యాలు, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు.జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు, సౌత్ ఇండియా కోఆర్డినేటర్ నాలి మధుసూదన్ యాదవ్, భీమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమిపుత్ర కిషన్ వాహిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పేమూల మోజేష్, అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.పలగాని శ్రీనివాస్ గౌడ్, శివాజీ, చిన్న పల్లి కోటేశ్వరరావు, శివ యాదవ్, ఒంగోలుకు చెందిన మధు యాదవ్, ఉమా ఇమ్మానుయేలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసులకు యూనిఫాం పంపిణీ చేసిన టిడిపి నేత ఉమ్మనేని విక్రమ్

మేకార్తి దినపత్రిక





నందిగామ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న పోలీస్ అధికారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా నందిగామ మండల లింగాలపాడు వాస్తవ్యులు టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఉమ్మనేని విక్రమ్ సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పోలీస్ దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడుతూ నిత్యం ప్రజా రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే పోలీసులకు పోలీస్ దుస్తులు అందించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు పోలీస్ యూనిఫాం పోలీస్ అధికారి యొక్క శ్రేణిని సూచిస్తుందని మరియు ప్రజలకు భద్రత భావాన్ని కలిగిస్తుందని శాంతి క్రమశిక్షణ భద్రతకు గుర్తింపుని పేర్కొన్నారుఈ సందర్భంగా పోలీసు ఉన్నత అధికారులు ఉమ్మనేని విక్రమ్ కు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# డ్రైనేజ్ లు శుభ్రం చెపిస్తున్న, సర్పంచ్.



మేకార్తి దినపత్రిక జనవరి 20.మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం కల్వకుంట గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి గారు మాట్లాడుతూ పరిశుభ్రత పరిరక్షణ గ్రామ అభివృద్ధి నా ద్వేయం అని . అన్నారు. అలాగే మంచి చేడులకు అందుబాటులో ఉంటాను అన్నారు. ప్రజలందరి సహకారం తో అన్ని విధాలుగా దాతల సహకారంతోమన గ్రామానికి సేవ చేస్తా అని చెప్పారు..

# అంచనాలు తలకిందులు.. అనుకున్నదొకటి.. అయిందొకటి.!

**- అయోమయంలో మాజీ కౌన్సిలర్లు..**
**- ఎన్నికల్లో బిజెపి,గులాబీ పార్టీలు సవాలుగా తీసుకోవచ్చని చెప్పుకోవచ్చు**
**- ఏది ఏమైనా చైర్పర్సన్ పీఠం మాత్రం జోగిపేటకి దక్కాలని వాళ్ళు వక్తలు ప్రజలు పలు సంఘాల నాయకులు డిమాండ్**






మేకార్తి దినపత్రిక
జిల్లా కలెక్టర్ రిజర్వేషన్లు ప్రకటించాక వారి ముఖాల్లో చిరునవ్వు మాయమై భవిష్యత్ పై బెంగ పెట్టుకున్నట్లుగా ఉన్నారు. ఇక పట్టణంలో మంచి వక్తగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కరిస్తారనే పేరున్న మాజీ కౌన్సిలర్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి ముఖ్య అనుచరులుగా ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), సురేందర్ గౌడ్, డాకూరి శివశంకర్ లకు అనుచరులుగా ముద్ర పడిన అవకాశం లేకుండా పోయింది. కానీ తీరా ఆ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆ ఇద్దరు నాయకుల నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ఇంకా వీరే కాకుండా సీనియర్ నాయకులకు కూడా రిజర్వేషన్లు ఒక చేదు అనుభవాన్ని మిగిల్చాయనే చెప్పవచ్చు. రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవన్నది ఈ రిజర్వేషన్లతో తేలిపోయింది. అందోల్–జోగిపేట మున్సిపల్ లోని ఆయా వార్డుల స్థానాల రిజర్వేషన్లు తేలడంతో కొంతమంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది..! ఎంతో ఆశగా, ఈ సారి పోటీ చేస్తే వార్డులో తను చేసిన అభివృద్ధి తనకు కలిసి వస్తుందని, గెలుపుకు కొంచెం ఉపయోగపడుతుందని ఎంతో ఆశతో ఉన్న నాయకులకు రిజర్వేషన్ ఒక పీడకలలాగా మారింది. ఆ నాయకులు అనుకున్న అంచనాలన్నీ తారుమారై వారి రాజకీయ భవిష్యత్తు డోలాయమానంలో పడింది. వార్డులలో లీడర్ గా చెలామణి అయిన వారు ఇప్పుడు పోటీ చేసేందుకు స్థానం లేక అయోమయానికి గురవుతున్న పరిస్థితి నెలకొంది.!

**అందోల్- జోగిపేట మున్సిపల్ చైర్మన్ జనరల్ రిజర్వుడు..!**

ఆందోల్ మున్సిపల్ 17వ వార్డు ఎస్టీ జనరల్ గా రిజర్వ్ అయింది. మున్సిపాలిటీగా ఉన్నప్పుడు మొట్టమొదటి కౌన్సిల్ ఎస్సీ మహిళగా రిజర్వ్ అయింది. అయితే అప్పుడు ప్రత్యక్ష పద్ధతిలో నేరుగా చైర్పర్సన్ ను ఎన్నుకునే పద్ధతి ఉండటంతో ఈ మున్సిపల్ స్థానానికి ఇప్పటివరకు రెండుసార్లు ఎన్నికలు జరిగాయి. 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది.. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కొలువుదీరింది. 2019 లో రెండో దారి జరిగిన మున్సిపల్ సమరపోరులో గులాబీ దళం గుబలించింది. చైర్మన్ పీఠం దక్కించుకుంది.

# వివిధ బీడీ యూనియన్ల నుండి సిఐటియు యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు..

మేకార్తి దినపత్రిక




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఐటియు యూనియన్ ఆఫీసులో రాహుల్ బీడీ కంపెనీ (దీపక్ బీడీ కంపెనీ) ప్యాకర్స్ 12 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కరోల్ల సత్యం సమక్షంలో సిఐటియు లో చేరడం జరిగింది సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు అనేక పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బోనకొండ శ్రీహరి ప్యాకర్స్ నర్సింలు సాయి రెడ్డి చిరంజీవి శంకర్ నర్సింలు రామ్ శ్రీనివాస్ కిష్టయ్య రమేష్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# బంగారు గొలుసు కోసం కన్నతల్లిని చంప బోయిన కుమారుడు..

**- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి**



మేకార్తి దినపత్రిక
కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీ, మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న అపార్ట్మెంట్లో ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు జరిగిన హత్య యత్నం సంబంధించి పోలీస్‌లు వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కీలక వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో ఫిర్యాదిదారుడు కంచర్ల శంకర్, వాచ్?మెన్, నివాసం వివేకానంద కాలనీ, కామారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు వివరాల ప్రకారం, నిందితుడు కంచర్ల రాజేష్ మద్యం సేవించి ఇంటికి వచ్చి తన తల్లి కంచర్ల గౌరవ్వ తో గొడవ పడి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును అమ్మి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అనంతరం నేరపూరిత ఉద్దేశ్యంతో తన తల్లిపై ఇనుప కడియం ఇనుప రాడ్? తో ముఖం, తలపై పదేపదే దాడి చేసి తీవ్రమైన గాయాలకు కారణమయ్యాడు. గాయపడిన మహిళను వెంటనే పోలీసు వారి పెట్రో కారు లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తదుపరి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య సూచనల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని 24 గంటల లోపు పట్టుకోనైనది అతని వద్ద నుండి దొంగ సొత్తు నేరముకు ఉపయోగించిన ఆయుదాలు స్వాధీన పరుచుకోనైనది పోలీసు విచారణలో భాగంగా నిందితుడు కంచర్ల రాజేష్?ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి దాడికి ఉపయోగించిన ఇనుప కడియం బాధితురాలి మెడ నుండి తీసుకున్న బంగారు గొలుసులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ, తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు.

# ఎన్టీఆర్ 30 వ వర్ధంతి. ఘనంగా నివాళులు అర్పించిన అభిమానులు..

మేకార్తి దినపత్రిక



కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్ నందు ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అభిమానులు 30 వ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు,సీనియర్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి శంకర్ పటేల్, కోటగిరి సర్పంచ్ బండ్ల మధుకర్, మాజీ సర్పంచ్లు పత్తి లక్ష్మణ్,ఎజాజ్ ఖాన్,మాజీ సొసైటీ సింగిల్ విండో చైర్మన్లు కూచి సిద్దు,డాక్టర్ సునీల్ కుమార్,మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్,మాజీ ఎంపీపీ గంగాధర దేశాయ్,సీనియర్ నాయకులు బీర్కూర్ గంగాధర్,పందిముక్కుల సాయిలు,తెల్ల రవికుమార్, శంకర్ గౌడ్,ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు దొప్పలపూడి శ్రీధర్ బాబు,సెక్రెటరీ దమ్ములపాటి ఉదయ్ భాస్కర్, రామాలయం అధ్యక్షుడు దమ్మాలపాటి చౌదరి,సెక్రెటరీ రొట్టెంపూడి శివ,ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు కొల్లూరు రమేష్,వేములపల్లి ఆనంద్,నార్ల సాయి శ్రీనివాస్, రూప,పార్వతీ,వెంకటరమణ మ్మ,శ్రీలక్ష్మి,మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ యాత్ర వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

మేకార్తి దినపత్రిక
జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా యాత్ర వాహనం 9వ రోజున కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటిని యంత్రాలలో వేయడం, తడి--పొడి చెత్త వేర్పాటు, వ్యర్థాల ద్వారా వస్తువుల తయారీ విధానాలపై ప్రదర్శన నిర్వహించారు. అలాగే జిల్లా అధికారులకు క్లీన్ అప్ డ్రైవ్పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వచ్ఛ భారత్ యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్లాస్ట్ ఇండియా ప్రపంచ స్థాయి ప్లాస్టిక్ ఎగ్జిబిషన్?కు అనుసంధానంగా ఈ యాత్ర వాహనం ద్వారా ప్రతి జిల్లాలో స్వచ్ఛ భారత్ సిబ్బంది ప్రతిరోజూ సుమారు 41 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ యాత్ర 9వ రోజులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుందని, క్లీన్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా చెత్త తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ, మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరుగుతుందని అన్నారు. క్లీన్ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశం పర్యావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడమేనని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ (స్థానిక సంస్థలు), డిఆర్డీఓ పీడీ శ్రీ సురేందర్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



# శాంతి మార్గమే శరణ్యం యుద్ధంపై విద్యార్థి అభిమన్యు ప్రాజెక్టును ప్రశంసించిన జిల్లా ఎస్పీ..

మేకార్తి దినపత్రిక




యుద్ధం వద్దు.. శాంతి ముద్దు అంటూ ఏడవ తరగతి విద్యార్థి అభిమన్యు ఆశయాన్ని కొనసాగిస్తున్నాడు. మాచారెడ్డి మండలం మద్రి తండాకు చెందిన సబావత్ సదర్ నాయక్ కుమారుడు అభిమన్యు, ప్రస్తుతం కొంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. లోకం నలుమూలల జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఈ చిన్నారి రష్యా--ఉక్రెయిన్ యుద్ధం సృష్టిస్తున్న విధ్వంసాన్ని చూసి చలించిపోయి ఎక్కడో జరుగుతున్న యుద్ధం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, లక్షలాది మంది నిరాశ్రయులవ్వడం ఆ బాలుడిని తీవ్రంగా ఆలోచింపజేసింది. ఇదే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో అభిమన్యు మనుషుల మనసుని సైతం కరిగించే ప్రాజెక్టును కళ్లకు కట్టినట్లుగా సిద్ధం చేశాడు. యుద్ధం వల్ల కలిగే నష్టాలను, ప్రపంచానికి శాంతి ఎంత అవసరమో వివరిస్తూ తను రూపొందించిన ఆ ప్రాజెక్టును తన తండ్రి సదర్ నాయక్ తో కలిసి జిల్లా ఎస్పీ కి వివరించాడు. చిన్న వయసులోనే ప్రపంచ శాంతి పట్ల అభిమన్యు చూపిస్తున్న తపనను చూసి జిల్లా ఎస్పీ ముగ్ధులయ్యారు. బాలుడు సిద్ధం చేసిన ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి, అతని మాటలను ఎంతో శ్రద్ధగా విన్న ఎస్పీ,నీ ఆలోచనలు సమాజానికి ఒక దిక్సూచి వంటివి అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం అభిమన్యు ముద్దుగా అడిగిన ఆటోగ్రాఫ్ విన్నపాన్ని మన్నిస్తూ ఎస్పీ సంతకం చేసి ఆ బాలుడిని ప్రోత్సహించారు. యుద్ధంపై ఆవేదనతో మొదలై, ఉన్నతాధికారి అభినందనల వరకు సాగిన అభిమన్యు ప్రయాణం ప్రస్తుతం అందరికీ స్ఫూర్తినిస్తోంది.

# జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు స్వాధీనం ముగ్గురు అరెస్ట్ ఎస్పీ రాజేష్ చంద్ర..

మేకార్తి దినపత్రిక
అక్రమంగా తరలిస్తున్న జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఓ బైక్?పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని వెంబడించి పట్టుకుని విచారించగా ఎటువంటి అనుమతి లేని జిలెటిన్? స్టిక్స్, డిటోనేటర్లు, వైర్లను తరలిస్తున్నట్టుగా గుర్తించారు. నిజామాబాద్ జిల్లా నందిపేటకు చెందిన వరికుప్పల నర్సింలు అనే వ్యక్తి నుంచి డిటోనేటర్లు కొనుగోలు చేసి గాంధారి మండలంలోని నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండరాళ్లను పేల్చేందుకు తీసుకెళు_న్నట్లుగా విచారణలో తేలింది. దీంతో పేలుడు పదార్థాలు తరలిస్తున్న కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన రాజు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం మౌలమవ్ పూర్?కు చెందిన చౌకి, పనర్వాణి గ్రామానికి చెందిన శేషులాల్?లను అరెస్ట్ చేశారు. పేలుడు పదార్థాలు విక్రయించిన వ్యక్తి వద్ద 5 వేలకు పైగా ఉన్న జిలిటీన్ స్టిక్స్ ఉన్న మ్యాగ్జిన్ లభించిందని, వాటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్పీ తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరు వ్యక్తుల వద్ద 50 జిలెటిన్? స్టిక్స్, 6 డిటోనేటర్లు, 52 మీటర్ల వైరు, ఒక బైక్, మొబైల్, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే విక్రయించిన వ్యక్తి నర్సింలు వద్ద 20 జిలెటిన్? స్టిక్స్, 4 డిటోనేటర్లు, 5 మీటర్ల వైర్?, లాగ్ బుక్స్, మొబైల్ స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణలో పేలుడు పదార్థాల లైసెన్స్ ఉన్న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఒరుసు సాయి మల్లు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. తప్పించుకుని పారిపోతున్న వ్యక్తులను పట్టుకున్న హోంగార్డును ఎస్పీ అభినందించారు.




# మూడేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

మేకార్తి దినపత్రిక



మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. కాటన్ మిల్ సమీపంలో ఆడుకుంటున్న బాలుడు ప్రిన్స్ (3) పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వీధి కుక్కల బెడదపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక చిన్నారులు బలైపోతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

# గ్రామాల్లో కుక్కల స్వైర విహారం ప్రజల భయాందోళన..

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా దోంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. విశ్వాసానికి మారుపేరైన కుక్కలు ఇప్పుడు మనుషులపై దాడులకు దిగుతున్నాయి. గుంపులుగా తిరిగే కుక్కల వల్ల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధి కుక్కల నియంత్రణ, వాటి వల్ల వచ్చే వ్యాధులపై అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని స్థానిక అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు,



# రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన వారికి సన్మానం..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో కరాటే లో స్టేట్ లెవల్ గోల్డ్ మెడల్ సాధించిన డాకూరి నిక్షిత డాటర్/ సురేష్ కుమ్మరి ధనుష్ కుమార్ తండ్రి ప్రవీణ్ వీరు ఏప్రిల్ నెలలో ముంబైలో జరగబోయే నేషనల్ లెవెల్ కి ఎంపికయ్యారు.వీరిని విలెజ్ తరుపున యస్ ఆర్ ఫౌండేషన్ తరుపున సన్మానం మరియు చిన్న ప్రోత్సాహం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ఉప్పసర్పంచ్ స్వామి , మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి వార్డ్ సభ్యులు వంశీ రాజలింగం ప్రేమ్ చారి. ఆనంద్ ,అనుదీప్ ఆకుల రాములు రవి ,యాదగిరి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమిపూజ కాంగ్రెస్ నాయకులు..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలో మంజూరైన ఇల్లు నిర్మాణానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్ పటేల్ మాట్లాడుతూ. ప్రభుత్వం ఇల్లు లేని నీరు పేదలకు లబ్ధిదారులందరికి ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు, వెంటనే ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి సవాయి సింగ్, రమాకాంత్, అవినాష్, శివ, గ్రామ ప్రజలు తదితరు పాల్గొన్నారు,

# 36 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సెయింట్ పాల్స్ స్కూల్..

మేకార్తి దినపత్రిక






ఆర్మూర్ మామిడిపల్లి లో గత 35 సంవత్సరాల నుండి సెయింట్ పాల్స్ స్కూల్ పాఠశాల నిర్వహించి 36 వ సంవత్సరంలో కి అడుగెడుతున్న శుభ సందర్భం లో పాఠశాల కరస్పాండెన్ ఇనోక్ పాల్ నమస్తే ఇందూర్ దినపత్రిక విలేఖరి తో మాట్లాడుతూ. విద్యాబోధనలో ఎలాంటి ఆటంకం లేకుండా పిల్లలకు మంచి విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న స్కూల్ యజమాన్యం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిది ఇలాగే విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు మాకు అందినట్లయితే ముందు ముందు మంచి విద్యను అందించడానికి మేము మా మేనేజ్మెంట్ మా యొక్క పాఠశాల సిబ్బంది కృషిచేసి పాఠశాలను ముందు వరుసలో నిలబెట్టడానికి కృషి చేస్తామని ఆమె తెలియజేశారు.

# బడుగు బలహీనవర్గాలకు అందుబాటులో ఉంటాను

**- అంబేద్కర్ ఆశయ సాధనకోసం ముందడుగు వేస్తా**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే సహచరుడు పెరుమాండ్ల రాజేష్ గారి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర యూత్ అధ్యక్షుడుగా చాలా చురుకుగా పని చేస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అందరి మన్ననలు పొందారు. అదేవిధంగా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పట్టుదలతో ఉస్మానియా యూనివర్సిటీ నందు ఎల్.ఎల్.బి చదువును పూర్తి చేసి ఈ ఏడాది లాయర్ పట్టా పొందనున్నాడు. అంబేద్కర్ చూపిన బాటలో అనునిత్యం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఈ వృత్తిని ఎంచుకున్నానని, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అటు రాజకీయాల్లో, ఇటు కుల సంఘాల అధ్యక్షులుగా పని చేస్తూ లాయర్ పట్టా పొందుతున్నా పెరుమాండ్ల రాజేష్ కు కుల సంఘాల నాయకులు మరియు మాచారం గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# మహిళా సాధికారతకు 'చేయూత'582 మంది మహిళా సంఘాలకు 1,91,83,496 రూపాయల చెక్కు అందజేత..

**-కామారెడ్డిలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం**

**-ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమం లో 582 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.1,91,83,496/- (ఒక కోటి 91 లక్షల 83 వేల 496 రూపాయలు) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,"మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు.ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం," అని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,"ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారులు, కలెక్టర్ గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ మహిళలకు చీరల పంపిణీ వేగవంతం చేయాలి..

మేకార్తి దినపత్రిక



వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ , మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.స్వయం సహాయక సంఘం మహిళ లకు, సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు.అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంగళవారం రేపు ఎల్లారెడ్డి, బిచ్కుంద లో చీరల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి పంపిణీ ప్రక్రియ లో రద్దీ లేకుండా జాగ్రత్తలు పాటించి విజయవంతం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దండిగా డబ్బులు వసూలు అభివృద్ధి చూస్తే శూన్యం

**- అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ లో తెలంగాణ టూరిజం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో పర్హాబాద్ దగ్గర నుంచి తెలంగాణ టూరిజం పేరుతో ప్రభుత్వం టైగర్ సఫారీ ఒక్క ట్రిప్ కి 3000/- చెల్లించి మరియు గైడ్ కి 200/- అడవిలో ఉన్న వన్య ప్రాణులను ప్రకృతి అందాలను అన్నింటిని చూపిస్తామంటూ దండిగా డబ్బులను వసూలు చేస్తున్నారు. సందర్శకులకు టైగర్ రిజర్వు ఫారెస్టు అని చెప్పి కనీసం చిన్న చిన్న వన్య ప్రాణాలను కూడా చూపించడం లేదని సందర్శకులు వాపోతున్నారు. తెలంగాణ టూరిజం అని పేరుకు మాత్రమే ఒక్క పూట తిండి పెట్టేది పక్కకు పెడితే కనీసం తాగడానికి నీరు లేక మరియు మహిళలకు బాత్రూమ్స్ కూడా సరిగ్గా లేవని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడవిలో ఉన్న వన్య ప్రాణులకు తాగడానికి నీటి సదుపాయం కూడా లేదనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఎన్ని వచ్చినా ఇక్కడ మాత్రం అభివృద్ధి శూన్యం అని చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమా? అటవీ అధికారుల నిర్లక్ష్యమా? లేదా రాజకీయ నాయకుల అండదండలతో నడిపిస్తున్నారా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలకు భరోసా..

**- బిచ్కుందలో ఇందిరమ్మ చీరల పంపిణీ**

మేకార్తి దినపత్రిక



మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం కింద బిచ్కుంద మండల కేంద్రంలో మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందని, మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళలకు ఆత్మవిశ్వాసం, స్వావలంబన కల్పించే కీలక పథకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

**- ICDS సూపర్ వైజర్ పార్వతి**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ఉదయం సూపర్ వైజర్ పార్వతి సందర్శించారు. గ్రామంలో గర్భవతి గా ఉన్న మహిళలు, బాలింత తల్లులకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ టీచర్ల తో మాట్లాడి ఆహార సరఫరా మరియు ఆరోగ్య పర్యవేక్షణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మన్నెవారిపల్లి గ్రామ సర్పంచ్ సభావట్ సునీత గురునాయక్ అంగన్వాడీ కేంద్ర అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొని సర్పంచ్ ని అభినందించారు.

# బోధన్ కు చేరుకున్న జీపు జాత బోధన్..

మేకార్తి దినపత్రిక

బోధన్ కు చేరుకున్న జీపు జాత కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీల పట్ల ప్రజావ్యతిరేక విధానాలు మార్చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అందులో భాగంగా నిజాంబాద్ జిల్లా కార్మిక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయటం జరుగుతుంది. అందులో భాగంగా నిజాంబాద్ జిల్లా మూడు సంఘాల కమిటీల ఆధ్వర్యంలో జీపు జాత. జనవరి 17 ఉదయం 11 గంటలకు ఆర్మూర్ నుండి ప్రారంభమై నవపేట్, రెంజల్ ,ఎడపల్లి ల నుండి బోధన్ పట్టణానికి చేరుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించటం జరిగింది .దీనికి సీఐటీ యు జిల్లా అధ్యక్షులు జమ్మిచెట్టి శంకర్ గౌడ్ అధ్యక్షత వహించినారు. ముగింపు ఉపన్యాసం వికలాంగుల హక్కుల జాతీయ నిజాంబాద్ జిల్లా కార్యదర్శి యేశాల. గంగాధర్ చేసినారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ది వెంకట రాములు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు. వెంకటేష్ మాట్లాడినారు.. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్రాల హక్కులను అరిస్తూ చట్టాలను చేసింది. దీంట్లో భాగంగా లేబర్ కోడ్స్. వి, బి రాంజీ చట్టం జాతీయ విత్తన. విద్యుత్ సవర్ణ బిల్లు రద్దుకై జరిగే కేంద్ర కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి ,దేశవ్యాప్తంగా ప్రజల ఆదాయాన్ని గండి కొడుతూ పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తూ దేశవ్యాప్తంగా ముఖేష్ అంబానికి. గౌతమ్ ఆదానికి అప్పగిస్తున్నారు.. ప్రజల సొమ్ము వారికి అప్పజెప్పి వ్యాపారవేతల నుండి పార్టీకి పండు తీసుకొని ప్రజలకు మోసం చేస్తున్నారు. నిజాంబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధి ఉన్నటువంటి అరవిందు ధర్మపురి. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా ఉన్నటువంటి ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి వారి 22 ఎన్నికలలో నిజాంబాద్ జిల్లాకి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందినారు ఎన్నికలకు ముందు గెలిచి తమ ప్రభుత్వాలు కేంద్రంలో రాష్ట్రంలో



వస్తే జిల్లాలో మూతపడినటువంటి బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు మాట మార్చినారు. ఎడపల్లి మండలానికి సంబంధించిన సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీని కూడా నేర్పిస్తామని మాటమరిచినారు. కానీ వీరి ప్రభుత్వాలు వీరి ప్రధాన మంత్రి ముఖ్యమంత్రిలు ప్రపంచవ్యాప్తంగా విదేశాలు తిరిగి పరిశ్రమలు పెట్టండి ప్రజలకు ఉపాధి కల్పించాలని ప్రచారం చేస్తున్నారు కానీ తమ చేతులు ఉన్నటువంటి పరిశ్రమలను మూతవేస్తూ ప్రజలకు ఉన్న ఉపాధిని చూడకూడదు పరిపాలన చేస్తూ దానాలని అవలంబిస్తున్నారు కాబట్టి రేపు రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మట పతి గంగాధరప్ప. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు. కుప్పిరియాల బాలయ్య.. పత్రి ఎల్లయ్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు. పులి ముత్తన్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. దాసి గోపి సిఐటియు. నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండు సాయిలు. జిల్లా కమిటీ సభ్యులు నాగలక్ష్మి. సావిత్రి. విష్ణు. రాజప్ప. సలీం. మహమ్మద్. హైమద్. మోబషీర్. ఖలీమ్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు దాసి రవి. వికలాంగుల కుల జాతీయ వేదిక నిజాంబాద్ జిల్లా కమిటీ సభ్యులు రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కిటకిటలాడుతున్నా అచ్చంపేట బస్టాండ్

**- నిమిషాల్లో నిండిపోతున్నా బస్సులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. సంక్రాంతి సెలవులు ముగియడంతో పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు హాస్టళ్లకి, ఉద్యోగులు హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం చేస్తున్నారు. అదే సమయంలో రంగాపూర్ దర్గా ఉర్స్, శ్రీ ఉమామహేశ్వరం జాతర రెండు ఒకే సమయంలో రావడంతో దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు జాతరకి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా అదనపు బస్సులను కూడా నడుపుతున్నారు. అయినా కూడా బస్సులు వచ్చిన నిమిషాల్లోనే నిండిపోవడంతో బస్టాండ్ అంతా ప్రయాణికుల సందడి నెలకొంది.

# మైనారిటీ విద్యాలయాల్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించిన కలెక్టర్..



మేకార్తి దినపత్రిక

రాష్ట్రంలో గల 205 పాఠశాలలు మరియు కళాశాలల్లో ఉచిత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ని సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్ లో కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు హాస్టల్ వసతి బుక్స్ యూనిఫామ్స్ ఇతర అన్ని రకాల వసతులను ఉచితంగా అందిస్తుంది. రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాలయాలకు దీటుగా ఉత్తమమైన ఫలితాలను సాధిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. ఐదవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరాల్లో ప్రవేశాల కొరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఆర్.ఎల్.సి. మహమ్మద్ అబ్దుల్ బషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కే జయరాజ్ నిజామాబాద్ జిల్లా ఆర్ ఎల్ సి మహమ్మద్ అబ్దుల్ బషీర్ విజిలెన్స్ అధికారులు షేక్ అహ్మద్ మహమ్మద్ అహమీరుద్దీన్ ప్రిన్సిపాల్లు నాగరాజు, ప్రణీత మరియు ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగాల జిల్లా సంఘం సంగారెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య .

మేకార్తి దినపత్రిక



మరియు జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు జావిద్ ఆలీ గారు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీవో టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి షరీఫ్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జే నాగరాజు, సహాయ అధ్యక్షులు పి అశోక్, కార్యవర్గ సభ్యులు, సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు వి. పండరి, పి శ్రీకాంత్, జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు ఏ దయాకర్, ఎండి ఎక్బాల్, ఏ శ్యామ్ రావు పటాన్చెరు తాలూకా అధ్యక్షులు ఎస్ ఆబెల్ కార్యదర్శి, జోగిపేట్ అధ్యక్షులు తాలూకా బి.హరీష్ కుమార్, మహమ్మద్ రఫీ కార్యదర్శి, నారాయణఖేడ్ అధ్యక్షులు తాలూకా నర్సింలు, జి .బాగన్న కార్యదర్శి, నాలుగో తరగతి జిల్లా సభ్యులు అందరూ పాల్గొన్నారు

# మైత్రి క్రికెట్ ట్రోఫీ..ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

మేకార్తి దినపత్రిక



జనవరి 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం కేంద్రంగా నిర్వహించ తలపెట్టిన మైత్రి క్రికెట్ ట్రోఫీ ఆహ్వాన పత్రికను శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. గత 35 సంవత్సరాలుగా పటాన్చెరు పరిధిలో క్రికెట్ అభివృద్ధి కోసం మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గిరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యటించారు.

మేకార్తి దినపత్రిక



ఈ పర్యటనలో నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎండబెట్ల దగ్గర ఉన్న కేసరి సముద్రం మీద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలతో శంకుస్థాపన పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక శాసన సభ్యులు డా. రాజేష్ రెడ్డి , శాసన మండలి సభ్యులు దామోదర్ రెడ్డి గార్లతో కలిసి ప్రారంబించారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణ పనుల కోసం రూ. లు 20 కోట్లతో శంకుస్థాపన పనులను ప్రారంబించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారి విజ్ఞప్తి మేరకు 9 కోట్ల రూపాయలతో పట్టణంలోని జూనియర్ కాలేజీ నూతన కళాశాల భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకై నాగర్ కర్నూల్ పట్టణంలో 245 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇందిరా మహిళా శక్తి పథకం 70,80,324 రూపాయల విలువైన చెక్కులను లబ్దిదారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణి చేశారు.

# సిలారపు దామోదర రాజనరసింహ

మేకార్తి దినపత్రిక

**సిలారపు దామోదర రాజనర్సింహ గారి పేరు ధైర్యానికి ప్రతిరూపం!**



ఆ పేరే అందరి సొంతం!ఆ పేరే దయాగుణ సముద్రం!ఆ పేరే న్యాయానికి నడక, నిజానికి దారికొలిపిన అడుగులు!ఆ పేరే పౌరుషం, చిరునవ్వులోనే ఉత్సాహం!ఆ పేరే నాయకత్వానికి శిఖరం!ఆ పేరే ప్రజల ఆరోగ్య సంజీవని!ఆ పేరే పేదల గుండెలలోని ప్రేమ అగ్ని!ఆ పేరే సాయం కోసం వెనుకాడని స్నేహం!ఆ పేరే మంచితనపు ప్రతిబింబం!ఆ పేరే ప్రతి హృదయంలో నిలిచిన నేస్తం!ఆ పేరే కాంగ్రెస్?కు అచంచలమైన కంచుకోట!ఆ పేరే పరిపాలనలో పరిణితి, పరాక్రమం!ఆ పేరే ప్రజల హృదయాల సందడి!ఆ పేరే నోటి నోటి పాట, గుండె గుండె గాథ!ఆ పేరే ఆరోగ్య శాఖకు ఆయువు శక్తి!ఆ పేరే అఖండ సేవాస్ఫూర్తి!ప్రజల హృదయాలలో బందీ అయిన రూపం, పేరంటేనే ధైర్యం అతడే సిలారపు దామోదర రాజనర్సింహ గారు!అంతటి పేరును స్వంతం చేసుకున్న మహానుభావా,మీ సేవల మంజీర సవ్వడులకు మనసారా ప్రణామం! సిలారపు దామోదర రాజనర్సింహ గారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న డీఎస్పీ పల్లె శ్రీనివాస్



**- రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వట్వవర్లపల్లి లో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. అలాగే నల్లమల అటవీ ప్రాంతంలో అటవి జంతువులు అకస్మాత్తుగా రోడ్డు దాటే అవకాశం ఉండేందున, వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. అనంతరం సీఐ శంకర్ గారు మాట్లాడుతూ, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హాస్పిటాలిటీ సదుపాయాలు దూరంగా ఉన్న ప్రాంతాలు ఉండటంతో, అక్కడ కూడా రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి వారి సహకారంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈగలపెంట ఎస్?ఐ జయన్న గారు, ఏఎంవీఐ రాజశేఖర్ గారు, రెవెన్యూ ఇన్?స్పెక్టర్ కృష్ణ గారు, గ్రామ సర్పంచ్ వెంకటపతి గారు, గ్రామ సెక్రటరీ రాంబాబు గారు, ఆర్ అండ్ డీ నవీన్ గారు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన 75 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



మేకార్తి దినపత్రిక

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ ఎల్. రమణ సానుకూలత

మేకార్తి దినపత్రిక



మల్యాల మండలం లోని లంబాడిపల్లె గ్రామం లో గల శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర బి సి సంఘం కన్వీనర్ మరియు రాష్ట పటేల్స్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య , వారివెంట ఆలయ వ్యవస్థాపకులు మరాటి సత్తయ్య , డైరెక్టర్లు మిల్కూరి గంగారెడ్డి , రమేష్ వంగల పాలొన్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ని జగిత్యాల లో వారి స్వగృహం లో కల్సి ఆలయ ఆవరణ లో ఫ్లోరింగ్ చేయు అభివృద్ధి విషయం వారి దృష్టి కి తీసుకెళ్లగా , త్వరలో మంజూరుకై సానుకూలంగా స్పందించగా అభినందనలు తెలిపారు.

# మన శంకర వరప్రసాద్ దూకుడు
## 292 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ. 300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్లైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల




ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గో÷-డలెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.

# వరుణ్‌తేజ్ మూవీ 'కొరియన్ కనకరాజు'

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంలన్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో




సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.



# ఈసారి జపనీస్ నేర్చుకొని వస్తా!

గతేడాది 'ది గర్ల్ ఫ్రెండ్ ', 'కుబేర' లాంటి వరుస సినిమాలతో తెరపై సందడి చేసింది కథానాయిక రష్మిక. ప్రస్తుతం 'మైసా'తో అలరించడానికి ముస్తాబవుతోందీ తార. ఆమె.. అల్లుఅర్జున్ జంటగా నటించిన 'పుష్ప 2: ది రూల్ ' ఇటీవలే జపాన్ లో 'పుష్ప క్రునిన్ ' పేరుతో విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జపాన్ వెళ్లిన రష్మికకు అక్కడి ప్రేక్షకులు తమ అభిమానాన్ని చాటుకుంటూ పలు బహుమతులు, లేఖలు అందించారు. తాజాగా ఈ విషయాన్ని తెలుపుతూ.. ఇన్ స్టా వేదికగా ఓ పోస్ట్ ను పెట్టిందామె. "జపాన్ లో ఒకరోజు ఉన్నా. ఆ ఒక్కరోజులోనే నాకు అంతులేని ప్రేమ లభించింది. ఎన్నో లేఖలు, బహుమతులు. వాటన్నింటినీ చదివాను. బహుమతులన్నీ ఇంటికి తెచ్చుకున్నాను. ఇవన్నీ చూస్తుంటే ఎంత భావోద్వేగానికి గురయ్యానో మాటల్లో చెప్పలేను. మీ ప్రేమకు ధన్యవాదాలు. నేను మళ్లీ వస్తాను. ఈసారి ఎక్కువ రోజులు ఉండేలా ప్లాన్ చేసుకుంటా. మళ్లీ వచ్చినప్పుడు కచ్చితంగా జపనీస్ నేర్చుకొని వస్తా" అని ఆ పోస్ట్ లో పేర్కొంది రష్మిక.

# సెకండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్

టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు. ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు.అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమె ప్రయాణం ఇప్పుడు కొత్త దిశగా సాగుతోందన్నది అభిమానుల అభిప్రాయం.



# 'కల్కి 2' సన్నాహాలు




కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజాసాబ్ 'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. దీని తర్వాత ఆయన నుంచి 'ఫౌజీ', 'స్పిరిట్ ' సినిమాలు తెరపైకి రానున్నాయి. ఈ రెండూ ఇప్పుడు చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. త్వరలో ఈ జాబితాలోకి 'కల్కి 2' చేరనుంది.

విజయవంతమైన 'కల్కి 2898ఏడీ'కి కొనసాగింపుగా నాగ్ అశ్విన్ తెరకెక్కించనున్న చిత్రమిది. వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సీక్వెల్ ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు సమాచారం. ప్రభాస్ మార్చి తర్వాత సెట్ లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లుగా ఇప్పటికే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. మహాభారత నేపథ్యంతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా ఇది. ప్రభాస్ దీంట్లో భైరవగా, కర్ణగా రెండు పాత్రల్లో అలరించనున్నారు.

# మహిళలకు బలాన్నిచ్చే చిత్రం

'మర్దానీ 3'లో పోలీసు అధికారిణిగా తుపాకి చేతపట్టి.. నిందితుల్ని పరుగులు పెట్టించడానికి సన్నద్ధమవుతోంది బాలీవుడ్? సీనియర్ కథానాయిక రాణీ ముఖర్జీ. హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న 'మర్దానీ' ఫ్రాంచైజీలో రాబోతున్న మూడో భాగమిది. అభిరాజ్ మినావాలా దర్శకత్వం వహించారు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచింది. మహిళలు, పిల్లలపై జరిగే నేరాల కథాంశంతో దీన్ని తీర్చిదిద్దారు. ఈ నెల 30న రాబోతుందీ సినిమా. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాణి ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "మర్దానీ 3' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. దీన్ని చూసినప్పుడు ప్రేక్షకుల్లో అవగాహన పెరుగుతుంది. ప్రతి మహిళకు ఆశ, బలాన్నిచ్చే కథ. అందుకే ఈ చిత్రానికి నేను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తా. ప్రతి స్త్రీ ఈ సినిమా చూసి ప్రేరణ పొందాలని కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది. యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది.



# కీర్తికి మరో అవకాశం

హిందీలో మరో అవకాశం కీర్తి సురేశ్ సొంతమైంది. ఈసారి ఆమె బాలీవుడ్ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్ తో కలిసి నటించనుంది. 2024లో 'బేబీ జాన్ ' సినిమాతో ఆమె హిందీ తెరకు పరిచయమైంది. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో ఆదరణ పొందలేదు. అయితేనేం, మరో కీలకమైన అవకాశం ఆమె తలుపు తట్టింది. టైగర్ ష్రాఫ్, విద్యుత్ జమ్వాల్ కలిసి ఓ యాక్షన్ ప్రేమకథలో నటించనున్నారు. ఇందులోనే కీర్తి కథానాయికగా ఎంపికైంది. మొదట కృతిశెట్టి పేరు కూడా వినిపించింది. కానీ చివరకు కీర్తిసురేశ్ పేరుని చిత్రబృందం ఖరారు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి 'రౌడీ జనార్దన' చిత్రంలో నటిస్తోంది కీర్తి. మలయాళంలోనూ ఓ చిత్రం చేస్తోంది. 2024లో ఆంటోనీ తటిల్ ని పెళ్లి చేసుకున్న ఆమె కెరీర్ పరంగా కాస్త వేగం తగ్గించినట్టు కనిపించినా, ఇప్పుడు మళ్లీ వరుస ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com